






ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 220 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 2 ✦https:www.prajarepublic.com ✦ వెల - 1/-


ఆదివారం 16 మార్చి 2025

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# రాజధానిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం : సీఎం చంద్రబాబు

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



**అమరావతి, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా రాజధానిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం.

స్మారక పార్కు ఏర్పాటు చేస్తాం. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆయన స్వగ్రామం అభివృద్ధికి చర్యలు చేపడతాం. అక్కడ మ్యూజియం ఏర్పాటు చేయాలి. ఆయన పేరుతో ఆధునిక ఉన్నత పాఠశాల నిర్మిస్తాం. ఈ ఉగాది నుంచి పీ-4 విధానం ప్రారంభిస్తున్నాం. ఆర్థిక అసమానతలు తొలగించేందుకే ఈ విధానం. ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలి. ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలి. ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది మార్చి 16 వరకు వీటిని నిర్వహిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## ఆమె నీటిలో మునిగిపోయిందా..? సముద్రం వద్ద సుదీక్ష కోణంకి దుస్తులు

స్నేహితులతో కలిసి కరేబియన్ దీవుల్లో విహారయాత్రకు వెళ్లి అక్కడ అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి దుస్తులు సముద్ర తీరాన కనిపించాయి.

(రిపబ్లిక్ న్యూస్), మార్చి 16: డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి కేసు మిస్టరీగా మారింది. తన ఆచూకీ కోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆమె దుస్తులు బీచ్ వద్దనున్న లాంజ్ కుర్చీలో ఉన్నట్లు కొన్ని దృశ్యాలు తాజాగా బయటకొచ్చినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. సుదీక్ష దుస్తులు కొన్ని మట్టిలో కూరుపోయినట్లు గుర్తించారు.



ఆమె నీటిలోకి వెళ్లే ముందు వాటిని అక్కడ వదిలి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఆమె చివరి సారిగా ధరించిన దుస్తులు ప్రస్తుతం వీటితో సరిపోలాయి. కాగా.. వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి ఇటీవల మరో ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్ లోని ప్రముఖ పర్యటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెకేషన్కు వెళ్లిన సంగతి తెలిసిందే. మార్చి 6వ తేదీన స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ బీచ్ వద్ద చివరిసారిగా కన్పించింది. ఆ తర్వాత ఆమె గదికి తిరిగి రాకపోవడంతో స్నేహితులు పోలీసులను సంప్రదించారు. నాటి నుంచి ఆమె కోసం గాలిస్తున్నారు. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. మార్చి 6వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు సుదీక్ష ఆమె స్నేహితులతో కలిసి రిసార్ట్లో పార్టీ చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఐయోవాకు చెందిన 24 ఏళ్ల టూరిస్టు జాషువా స్టీవెన్ రిబెతో కలిసి బీచ్కు వెళ్లినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడు. తమ కుమార్తెను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారని సుదీక్ష తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ కోణంలో కూడా దర్యాప్తు చేపట్టాలని పోలీసులను అభ్యర్థించారు. ఈ క్రమంలోనే ఆమె దుస్తులు బీచ్ వద్ద కనిపించాయి.

## మా ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, రింగురోడ్డు వచ్చాయి: రేవంత్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ అంటే తనకు ఎంతో అభిమానమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వరంగల్ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు.



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి వరంగల్ అంటే తనకు ఎంతో అభిమానమని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వరంగల్ గడ్డ నుంచి ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు. వరంగల్కు ఎయిర్పోర్టు తీసుకొస్తానని లోక్సభ ఎన్నికల సందర్భంగా మాటిచ్చా.. చెప్పినట్టుగానే ఎయిర్పోర్టును సాధించి మీ ముందు నిల్చున్నానని సీఎం అన్నారు. స్టేషన్ఘన్పూర్లో రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. "కేసీఆర్ రూ.8.29లక్షల అప్పును మా నెత్తిమీద పెట్టిపోయారు.

ఆయన చేసిన అప్పులకు ఒక్క ఏడాదిలోనే ఈ ప్రభుత్వం రూ.84వేల కోట్లు వడ్డీ, రూ.64 వేల కోట్లు అసలు చెల్లించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది. ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. అధికారంలోకి వచ్చిన 2 రోజులకే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. ఇందుకోసం ఇప్పటికే రూ.5,500 కోట్లు కేటాయించాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు కింద రూ.7,200 కోట్లు ఇచ్చాం. గ్రూప్ 1,2,3 పరీక్షలను సవ్యంగా నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి కడియం శ్రీహరి అవసరం ఉందని చెప్పి పార్టీలోకి తీసుకొచ్చాం. ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసుకుంటున్న వ్యక్తి తన బాధ్యతలను నెరవేర్చటం లేదు. 15 నెలలుగా జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి మాత్రం రావట్లేదు. ప్రజల సొమ్మును జీతంగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయట్లేదు? తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించట్లేదు? ఈ ప్రభుత్వం వచ్చాకే వరంగల్కు ఎయిర్పోర్టు, రింగురోడ్డు వచ్చాయి. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది. జయశంకర్ సర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసింది. మా ప్రభుత్వమే. బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ చేసిన తప్పులన్నీ బయటపెడతా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ఎంపీ డీకే అరుణ నివాసంలోకి చొరబడిన దుండగుడు

భాజపా మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ నివాసంలోకి ఆగంతకుడు చొరబడిన ఘటన కలకలం రేపింది.



**హైదరాబాద్, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** భాజపా మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ నివాసంలోకి ఆగంతకుడు చొరబడిన ఘటన కలకలం రేపింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని రోడ్ నంబర్ 56లో డీకే అరుణ నివాసం ఉంటున్నారు. ఈ రోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో దుండగుడు చేతులకు గ్లౌజులు వేసుకొని, ముఖానికి మాస్క్ ధరించి ఇంట్లోకి చొరబడ్డాడు.

దాదాపు గంటన్నర పాటు ఇంట్లో తిరిగినట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. "తెల్లవారు జామున 3గంటలకు ఇంట్లో శబ్దం వచ్చింది. కానీ, ఎవరూ కనిపించలేదు. కిచెన్లో పాదముద్రలు ఉన్నాయి. సీసీ టీవీ ఫుటేజ్ చూడగా.. ఓ వ్యక్తి వంటగది వైపు కిటికీలో నుంచి వచ్చినట్టు కనిపించింది. మాస్క్, గౌజులు వేసుకొని ఉన్నాడు. ఆ సమయంలో డీకే అరుణ ఇంట్లో లేరు. మీటింగ్ కోసం నిన్న మహబూబ్నగర్ వెళ్లారు. ఆగంతకుడు గంటన్నర పాటు కిచెన్లో ఉన్నాడు. ఎంపీ గది వరకు వెళ్లాడు. ఇంట్లో ఎలాంటి వస్తువులు పోలేదు. ఒక్కడే వచ్చినట్టు సీసీ టీవీలో కనిపించింది. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాం" అని డీకే అరుణ డ్రైవర్ లక్ష్మణ్ తెలిపారు.

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి:హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.

**హైదరాబాద్, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్రవు మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.



గతంలో ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కేసీఆర్ గౌరవించారని గుర్తు చేశారు. కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం శాసనసభలో రేవంత్రెడ్డి మార్చారని ఆరోపించారు. "సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనికి సీఎం క్షమాపణలు చెప్పాలి. ఏకపక్షంగా భారాస ఎమ్మెల్యే జగదీశ్వర్రెడ్డిని సస్పెండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితమని కాంగ్రెస్ నేతలు అన్నారు. అధికారంలోకి వచ్చాక డబ్బులు వసూలు చేస్తున్నారు" అని హరీశ్రావు విమర్శించారు.

## అసెంబ్లీలో ప్రజల గురించి కేసీఆర్ ఒక్క మాటా మాట్లాడలేదు:పొంగులేటి

గత సీఎం రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని, కేసీఆర్ కుటుంబం దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి తమ ఖాతాల్లో వేసుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** గత సీఎం రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని, కేసీఆర్ కుటుంబం దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి తమ ఖాతాల్లో వేసుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ డ్డి విమర్శించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్లో నిర్వహించిన 'ప్రజాపాలన' బహిరంగసభలో ఆయన మంత్రి మాట్లాడారు.



"ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు. కేసీఆర్ గత 15 నెలల్లో కేవలం రెండుసార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. ప్రతిపక్ష నేతగా ప్రజల గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. భారాస ఎమ్మెల్యే ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన సభాపతి పట్ల సభలోనే అమర్యాదగా ప్రవర్తించారు. సభలో నిజాలు వినాల్సి వస్తుందని కేటీఆర్, హరీశ్రావు వాకౌట్ చేసి వెళ్లిపోతారు. మంచిని అభినందించకపోయినా.. అభివృద్ధిని మాత్రం అడ్డుకోవద్దు. లోక్సభ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చినా ఇంకా భారాస నేతలు పగటికలలు కంటున్నారు. అపార అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి సభలో సూచనలు ఎందుకు చేయట్లేదు. ఏదైనా చెడు జరిగిన చోట విపక్ష నేతలు వెళ్లి డ్యాన్స్ చేస్తూ ఆనందం పొందుతున్నారు. పదేళ్లలో వరంగల్ ఎయిర్పోర్టుకు అనుమతి సాధించని నేతలు ఇవాళ గొప్పలు చెప్పుకుంటున్నారు. మూడేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించి ఏదో వింత అని గొప్పలు చెప్పుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయని మళ్లీ వాళ్లే నాటకం ఆడుతున్నారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను ఏపీకి వదిలిపెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారు"అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

## గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలి:ఎమ్మెల్సీ కవిత

గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.


**హైదరాబాద్, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేపర్ల మూల్యాకనంలో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అభ్యర్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు.

ట్రాన్స్లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె వివరించారు. గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్కు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్కు మరొక హాల్టికెట్ నంబర్ కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో దాదాపు 13వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత 13 వేల మందిని ఇన్వాలీడ్గా ప్రకటించిందో చెప్పాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.



## చంద్రబాబు సమక్షంలో హడ్కో-సీఆర్డీఏ మధ్య ఒప్పందం

ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హడ్కో)- సీఆర్డీఏ మధ్య ఒప్పందం జరిగింది.



**అమరావతి, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హడ్కో)- సీఆర్డీఏ మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం రాజధాని అమరావతిలో నిర్మాణాలకు హడ్కో రూ.11వేల కోట్ల రుణం ఇవ్వనుంది. ఈ మేరకు ఈ జనవరి 22న ముంబయిలో నిర్వహించిన హడ్కో బోర్డు సమావేశంలో అంగీకారం తెలిపారు. ఒప్పందం పూర్తయిన నేపథ్యంలో త్వరలో ఆ నిధులను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ పాల్గొన్నారు.


printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



# పవన్, మహేశ్ నుంచి వాటిని దొంగిలిస్తా: నితిన్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'రాబిన్ హుడ్. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నితిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం 'రాబిన్ హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమైంది. మార్చి 28న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం శనివారం సాయంత్రం భీమవరంలో ఒక భారీ ఈవెంట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నటీనటులు పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హెయిస్ట్ కామెడీ థ్రిల్లర్గా ఈ సినిమా రూపొందింది. ఇప్పటి వరకూ విడుదలైన ప్రచార చిత్రాలను చూస్తే ఇందులో నితిన్ దొంగగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో శనివారం జరిగిన ఈవెంట్లో యాంకర్ ఆయన్ని పలు సరదా ప్రశ్నలు అడిగారు. పలువురు తెలుగు సినిమా హీరోల ఫొటోలను చూపిస్తూ అవకాశం వస్తే వారి నుంచి ఏ విషయాన్ని దొంగిలించాలనుకుంటున్నారు? అని ప్రశ్నించింది. దీనిపై ఆయన స్పందించారు. నాని నుంచి తాను 'ఈగ' సినిమా దొంగిలించాలనుకుంటున్నానని అన్నారు. "నాని నుంచి 'ఈగ' చిత్రాన్ని తస్కరించాలనుకుంటున్నా. అది కాకుండా, ఆయన స్క్రిప్ట్ సెలక్షన్ చాలా బాగుంటుంది. ఆ క్వాలిటీని దొంగిలించాలి. ఎన్టీఆర్ నుంచి డైలాగ్ డెలివరీ, మహేశ్ బాబు నుంచి అందం, స్వాగ్, పవన్ కల్యాణ్ నుంచి అన్ని విషయాలు, ప్రభాస్ నుంచి ఆయన వ్యక్తిత్వం, రాజసం, విజయ్ దేవరకొండ రౌడీ క్యారెక్టర్.. తీసుకోవాలని ఉంది" అని బదులిచ్చారు. శ్రీలీల కూడా ఇదే ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కాజల్ నుంచి కళ్లు, అనుష్క నుంచి ఎత్తు, వ్యక్తిత్వం తీసుకోవాలనుకుంటున్నానని తెలిపారు. నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్లో వస్తోన్న రెండో చిత్రమిది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన 'భీష్మ' ప్రేక్షకులకు వినోదం పంచింది.

రిపబ్లిక్ సినిమా CINEMA

# 'పుష్ప 3'.. వచ్చేది ఎప్పుడంటే..: నిర్మాత వ్యాఖ్యలు

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కిన చిత్రం 'పుష్ప'. బాక్సాఫీస్ వద్ద సూపర్హిట్టును అందుకున్న ఈ సినిమాకు సీక్వెల్గా 'పుష్ప 3' రానున్న విషయం తెలిసిందే. సీక్వెల్ రిలీజ్ గురించి నిర్మాత రవిశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కిన సూపర్ హిట్ చిత్రం 'పుష్ప'. దీనికి కొనసాగింపుగా గతేడాది 'పుష్ప: ది రూల్ విడుదలై విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. 'పుష్ప 1, 2' లకు సీక్వెల్గా పార్ట్ –3 ఉంటుందని ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పార్ట్– 3 రిలీజ్ ఎప్పుడుంటుందనే విషయాన్ని తాజాగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ వెల్లడించారు. 'రాబిన్హుడ్' ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడ వెళ్లిన ఆయన 'పుష్ప' సీక్వెల్ గురించి మాట్లాడారు. 2028లో 'పుష్ప 3'ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్టు సంబంధించిన పనులపై దృష్టి పెట్టారని వెల్లడించారు. 'పుష్ప' ఫ్రాంచైజీలో భాగంగా 2021లో 'పుష్ప ది రైజ్ తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా రూపుదిద్దుకున్న 'పుష్ప ది రూల్ను గతేడాది ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్, జగపతి బాబు కీలకపాత్రలు పోషించారు. పుష్ప రాజా అల్లు అర్జున్, శ్రీవల్లిగా రష్మిక నటన అందరినీ ఆకట్టుకుంది. 'పుష్ప ది రైజ్, ది రూల్కు కొనసాగింపుగా 'పుష్ప 3: ది ర్యాంపేజ్ రూపొందనున్నట్లు ఇప్పటికే టీమ్ వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'పార్ట్ 2' క్లైమాక్స్‌లో పుష్పరాజ్ పై ఒక వ్యక్తి బాంబు దాడికి పాల్పడిన సీన్తో సస్పెన్స్గా ముగించారు. 'పార్ట్ 3'లో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించనున్నారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఆయా కథనాలపై కథానాయిక రష్మిక స్పందించారు. "మీలాగే నాక్కూడా ఆ విషయం గురించి తెలియదు. దర్శకుడు సుకుమార్ ప్రతి విషయంలో సస్పెన్స్ కొనసాగిస్తారు. చివరి వరకూ విషయాన్ని బయటపెట్టరు. ప్రేక్షకుల మాదిరిగానే నేను కూడా క్లైమాక్స్ లో కనిపించిన ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని చెప్పారు. మరోవైపు, అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ ప్రాజెక్టుపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. త్వరలో దీని గురించి అధికారిక ప్రకటన రానుందని సమాచారం. 'రాబిన్హుడ్' చిత్రంలో నితిన్ హీరోగా నటించారు. వెంకీ కుడుముల దర్శకుడు. మార్చి 28న ఈ సినిమా విడుదల కానుంది.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1527: ఆగ్రాకు పశ్చిమాన 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖానువా గ్రామంలో బాబర్, రాణా సంగా మధ్య యుద్ధం జరిగింది.
- 1901: అమరజీవి పొట్టి శ్రీరాములు జననం (మ.1952). (చిత్రంలో)
- 1925: తెలుగు కథను సుసంపన్నం చేసిన రచయిత మునిపల్లె రాజు జననం.
- 1928: రేడియో వ్యాఖ్యాత, సాహిత్య రచయిత ఉషశ్రీ జననం. (మ.1990)
- 1935: నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్త జాన్ జేమ్స్ రికర్డ్ మెక్లియాడ్ మరణం. (జ.1876)
- 1953: అమెరికన్ సాఫ్ట్‌వేర్ స్వేచ్ఛ కార్యకర్త, కంప్యూటర్ ప్రోగ్రామర్ రిచర్డ్ స్టాల్‌మన్ జననం.
- 1969: బార్బడస్‌కు చెందిన వెస్ట్ఇండీస్ జట్టు మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఓటిస్ గిబ్సన్ జననం.
- 1939: శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు శ్రీరంగం గోపాలరత్నం జననం. (మ.1993)



బాబర్, రాణా సంగా




పొట్టి శ్రీరాములు



మునిపల్లె రాజు



ఉషశ్రీ



జాన్ జేమ్స్ రికర్డ్ మెక్లియాడ్



ఓటిస్ గిబ్సన్



శ్రీరంగం గోపాలరత్నం

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

## క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘట్టం..

# సచిన్ ప్రపంచ రికార్డుకు 13 ఏళ్లు

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన కెరీర్లో 100వ సెంచరీ పూర్తి చేసుకుని నేటికి సరిగ్గా 13 ఏళ్లు అవుతోంది.




సచిన్ టెండూల్కర్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రీజులో కుదురుకున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటం అతడి నైజం. గ్రౌండ్ ఏదైనా, ఏ టీమ్ అయినా సచిన్ పరుగుల వరద పారించేవాడు. అందుకే అభిమానులు సచిన్ని 'గాడ్ ఆఫ్ క్రికెట్' అని పిలుస్తారు. టెండూల్కర్ తన సుదీర్ఘ కెరీర్లో అద్భుతమైన ఆటతీరుతో ఎన్నోరికార్డులు నెలకొల్పగా.. అందులో ఒక రికార్డు మాత్రం ప్రత్యేకమైనదని చెప్పొచ్చు. అదే 'శత' శతకాల రికార్డు. సచిన్ తెందూల్కర్ అంతర్జాతీయ క్రికెట్లో 100వ సెంచరీ చేసి నేటికి సరిగ్గా 13 ఏళ్లు. ఆసియా కప్ లో భాగంగా మార్చి 16, 2012న బంగ్లాదేశ్‌లో జరిగిన మ్యాచ్లో సచిన్ (114, 147 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ బాదాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్లో 100 సెంచరీలు బాది తొలి బ్యాటర్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. సచిన్ 99 సెంచరీలు పూర్తి అయిన తర్వాత 100వ సెంచరీ అందుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. 369 రోజుల (23 మ్యాచ్లు) నిరీక్షణ తర్వాత మరో సెంచరీ అందుకుని క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటివరకూ తెందూల్కర్ 100 సెంచరీల రికార్డు చెక్కు చెదరలేదు. ఇక బంగ్లాతో మ్యాచ్ విషయానికొస్తే.. సచిన్ శతకం చేసినా భారత్కు ఓటమి తప్పలేదు. కోహ్లి (66), సురేశ్ రైనా (51) కూడా మెరవడంతో భారత్ 289/5 స్కోరు చేసింది. ఈ టార్గెట్ని బంగ్లాదేశ్ 5 వికెట్లు కోల్పోయి నాలుగు బంతులు మిగిలుండగానే ఛేదించింది.

## అందం

# ఎండలో తిరగడం వల్ల స్కిన్ నల్లగా మారిందా, కాస్ట్లీ క్రీమ్స్ బదులు


## కొన్ని పదార్థాలు రాస్తే నలుపు తగ్గి తెల్లగా మారతారు

ఎండలు పెరిగాయి. ఈ టైమ్‌లో స్కిన్ ట్యాన్ పెరుగుతుంది. ఈ సమస్యని దూరం చేసుకునేందుకు కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

ట్యాన్ అనేది పెద్ద సమస్యే. దీని వల్ల స్కిన్ పాడవుతుంది. స్కిన్‌పై నల్లని మచ్చలు వస్తాయి. యూవి కిరణాల వల్ల సన్ బర్న్ ఇతర సమస్యలతో పాటు కొన్ని సార్లు స్కిన్ క్యాన్సర్ కూడా వస్తుంది. ఎండలో ఎక్కువగా ఉండడం వల్ల సూర్యుడి నుంచి వచ్చే కిరణాలు స్కిన్‌ని డ్యామేజ్ చేస్తాయి. దీంతో స్కిన్ బ్రౌన్, రెడ్ కలర్‌లోకి మారుతుంది. అయితే, సమస్యని తగ్గించేందుకు చాలా మంది ఎక్స్‌పెన్సివ్ ప్రోడక్ట్స్ వాడుతుంటారు. అలా కాకుండా ఇంట్లోనే కొన్ని చిట్కాలు సమస్యని తగ్గించి చర్మం మెరిసేలా చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.



### పసుపు, పెరుగు



పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేసి బ్రైట్‌గా కనిపించేలా చేస్తుంది. అదే విధంగా, పసుపు ఇరిటేషన్‌ని తగ్గించి స్కిన్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. దీనికోసం అర టీస్పూన్ పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పసుపు వేసి బాగా కలపండి. దీనిని ట్యాన్ ఉన్న చోట రాయండి. 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత చల్లని నీటితో కడగండి. దీనిని వారంలో 3 సార్లు ఫాలో అవ్వండి. రెగ్యులర్‌గా చేస్తే రిజల్ట్ ఉంటుంది.

### తేనె, నిమ్మరసం




తేనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని వాడడం వల్ల స్కిన్ డ్రైగా మారకుండా మాయిశ్చర్‌గా ఉంటుంది. అదే విధంగా నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ స్కిన్‌ని నేచురల్‌గానే లైటెన్ చేస్తుంది. దీనికోసం కొద్దిగా నిమ్మరసంలో తేనె కలిపాలి. బాగా కలిపిన తర్వాత ఈ మిశ్రమాన్ని ఎండ తగిలే ప్రాంతంలో రాయండి. 20 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకోండి. గోరువెచ్చని నీటితో క్లీన్ చేస్తే మంచిది. నాలుగు వారాల పాటు రెగ్యులర్‌గా రాస్తే రిజల్ట్ మీకే తెలుస్తుంది.

### టమాట రసం



టమాటల్లో లైకోపీన్ ఉంటుంది. ఇది స్కిన్ పిగ్మెంటేషన్‌ని దూరం చేస్తుంది. ఎరుపు, నలుపు మచ్చల్ని తగ్గిస్తుంది. దీనికోసం ఓ టమాట తీసుకుని దానిని మెత్తగా ప్యూరీలా చేయాలి. 20 నిమిషాల పాటు ఉంచి ఆ తర్వాత చల్లని నీటితో క్లీన్ చేయాలి. రెగ్యులర్‌గా చేస్తే ట్యాన్ తగ్గుతుంది.

### బంగాళాదుంప రసం



బంగాళాదుంపల్లోని గుణాలు చర్మంపై ఉన్న నలుపుని బ్రైట్‌గా కనిపించేలా చేస్తాయి. దీనికోసం పచ్చి బంగాళాదుంపని జ్యూస్‌లా చేసి అందులో నుంచి జ్యూస్ తీయాలి. దీనిని సన్ ట్యాన్ ప్రదేశంలో రాసి అరగంట పాటు అలానే ఉంచాలి. ఆ తర్వాత చల్లని నీటితో క్లీన్ చేయాలి. వారానికి 2 సార్లు ఇలా చేస్తుంటే త్వరలోనే సమస్య తగ్గుతుంది.

### దోస



దోసకాయలో కూలింగ్ ప్రాపర్టీస్ ఉన్నాయి. దీనిని వాడడం వల్ల స్కిన్ చల్లగా ఉంటుంది. దీంతో ఎండ వల్ల కమిలిన చర్మం మెరుగ్గా మారుతుంది. దీనికోసం దోసరసం తీసుకుని దానిని కాటన్‌తో కమిలిన చర్మంపై రాయండి. అదే విధంగా గుండ్రంగా కట్ చేసి స్కిన్‌కి రాయండి. అలానే 20 నిమిషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేసుకోండి. ఇలా చేయడం వల్ల ట్యాన్ తగ్గుతుంది. ముడతలు కూడా తగ్గుతాయి.

### అలోవెరా



అలోవెరాలో ట్యాన్‌ని తగ్గించే గుణాలు ఉన్నాయి. అందుకోసమే చాలా మంది స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేసేందుకు అలోవెరా జెల్‌ని వాడతారు. దీనికోసం అలోవెరా జెల్‌ని ముఖానికి రాయాలి. అదే విధంగా, ఎక్కడైతే స్కిన్ ఎక్స్‌పోజ్ అవుతుందో, ట్యాన్ పేరుకుపోయిందో అక్కడ మొత్తం రాయాలి. నైట్ మొత్తం అలానే ఉంచి తర్వాత ఉదయాన్నే క్లీన్ చేయాలి. వారం రెగ్యులర్‌గా చేస్తే రిజల్ట్ మీకే కనిపిస్తుంది.

గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.